COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 03 ఆగస్టు, 2022.

## ఓటరు కార్డుకు ఆధార్ కార్డు లింక్ సమంజసం కాదు

ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు లింక్ చేయడానికి మరియు కొత్త ఓటర్ల నమోదు, లేని ఓటర్లను లిస్టు నుండి తొలగింపు, అభ్యంతరాలపై చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఈ రోజు రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో ఓటరు కార్డుకు ఆధార్ కార్డు లింకు చేయడం సమంజసం కాదని సిపిఐ(యం) ప్రతినిధులు తెలియజేశారు.

ఓటర్ కార్డుకు ఆధార్ కార్డు లింకు చేయడాన్ని సిపిఐ(యం) మొదటి నుండి వ్యతిరేకిస్తున్నదని, ఆధార్ కార్డు విషయం సుప్రీం కోర్టు విచారణలో ఉన్నందున ప్రస్తుతం లింక్ చేయరాదని సిపిఐ(యం) నుండి హాజరైన ప్రతినిధులు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌కు తెలియజేశారు. ఆధారం ఇవ్వడం అనేది స్వచ్ఛందం అని చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి తప్పనిసరి చేస్తున్నారనీ, రాష్ట్ర స్థాయిలో పూర్తిగా చర్చించకుండానే క్రింది స్థాయికి తీసుకువెళ్ళి అమలుకు పూనుకోవడం సరైంది కాదని తెలియజేశారు. ఓటరు గుర్తింపు కోసం ప్రస్తుతం అమల్లోనున్న 11 రకాల గుర్తింపు కార్డుల పద్ధతిని కొనసాగించాలని కోరారు.

సిపిఐ(యం)నుండి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.జయరాం హాజరయ్యారు.

(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి